## జిల్లా పరీక్షా కమిటీ సభ్యురాలిగా ప్రిన్సిపాల్ విజయకుమారి



**టీ మీడియా,జనవరి28, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులుగా నియమితులైనారు. ఎన్.విజయ కుమారిని జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్?గా నియమిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు విడుదల చేసింది. ఖమ్మం జిల్లాలో డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా ఒక మహిళ నియమితులు కావటం ఇదే ప్రధమం. డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి నియమితులు కావటం పట్ల కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్?తో పాటు జిల్లాలోని వివిధ అధ్యాపక సంఘాలు, ప్రిన్సిపల్ సంఘం నాయకులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఈత చెట్లను తొలగించిన వారిపై కలెక్టర్ ఫిర్యాదు

**టీ మీడియా, జనవరి 28, తిరుమలాయపాలెం** :మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో గీత కార్మికులకు జీవన ఆధారమైన ఈత చెట్లను నిర్ధాక్షణంగా తొలగించి కక్షపూరితంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్ బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు ఫిర్యాదు చేశారు. తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తొలగించిన ఈత చెట్ల స్థానంలో కొత్త మొక్కలను గ్రామపంచాయతీ నిధులతో నాటించాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కలిసిన వారిలో ఖమ్మం గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, తిరుమలాయపాలెం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్, మల్లం సతీష్, గౌడ్, గౌని ఉదయ్ గౌడ్, బోడపాట్ల నాగేశ్వరావు గౌడ్, బోడబట్ల బద్రి గౌడ్, ఖమ్మం జిల్లా వైరాధ్యక్షురాలు వట్టికూటి ఉమాదేవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ స్వయం తనిఖీ

### స్కూళ్ల ఆహారం, ఇళ్లు పరిశీలన

**టీ మీడియా జనవరి 28, బూర్గంపాడు :** మండలం మోతే పట్టినగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్? పోతునూరి సూరమ్మ తో పాటు గ్రామ సెక్రటరీ, పంచాయితీ కార్యవర్గం సభ్యులు ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వివరంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో స్కూళ్లలో అందించే మధ్యాహ్న భోజనం, అంగన్వాడి ఆహార పద్ధతుల నాణ్యతను స్వయంగా తిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాధాకృష్ణ, పంచాయితీ బిల్ కలెక్టర్ వెంకట నరసయ్యలతో సహా గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఉపసర్పంచ్ రాధాకృష్ణ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు సరిగ్గా అమలు కావాలంటే ఇలాంటి రెగ్యులర్ తనిఖీలు అవసరం. ఎలాంటి లోపాలు ఉంటే తక్షణం సరిచేస్తాము" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిశీలనలు కొనసాగుతాయని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామస్తులలో సంక్షేమ పథకాల పట్ల నమ్మకం పెరిగింది.

# భద్రాచలం వాసికి డాక్టరేట్



**టీ మీడియా ,జనవరి 28, భద్రాచలం టౌన్ :** లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థల సీనియర్ సభ్యులు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ చైర్మన్ శ్రీ యేగి సూర్యనారాయణ కు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ తెక్సాస్, యు.ఎస్ వారు డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం మరియు గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఈరోజు జీయర్ మఠంలో ఘనంగా సన్మానించారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో భాగస్వామిగా ఉన్నారని, దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రజలకు యేగి సూర్యనారాయణ ఎన్నో విశేషసేవలు అందిస్తున్నారని, వారికి డాక్టరేట్ రావడం భద్రాచలం పట్టణానికే చాలా గర్వకారణం అని పలువురు వక్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పి. కమలా రాజశేఖర్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, శ్రీరామా క్లబ్ అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, విద్యావేత్త టి. సిద్దులు, జి.యస్. శంకర్ రావు, కురిచేటి శ్రీనివాస్, గాదె మాధవరెడ్డి, పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, జీయర్ మఠం అధ్యక్షులు జి. వెంకటాచారి, ఎం. సిద్దారెడ్డి, పార్క్ కృష్ణ, సి. హెచ్. రామలింగేశ్వర రావు, బి. వెంకటరెడ్డి, పిన్నింటి బాలాజీ, వాసు, ఉమాశంకర్ నాయుడు, నాగ సూర్యనారాయణ, ఎ. నరసింహాచారి, వీధుల రాంబా తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మొద్దు

**- భాష బోయిన వీరన్న**



**టీ మీడియా.జనవరి 28, తిరుమలాయపాలెం** :పాలేరు మాజీ ఎమ్మెల్యే పై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు!పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పార్టీ మారుతున్నారని సోషల్ మీడియాలో, అలాగే కొన్ని వార్తా మాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం మరియు నిరాధారం. ఈ తప్పుడు ప్రచారాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఊహాగానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని మనవి చేస్తున్నాను.మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తెలిపారు.



## నామినేషన్స్ వెయ్యటం లో కాంగ్రెస్ ముందే

**టి మీడియా,జనవరి 28, ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ నామినేషన్స్ వెయ్యటం లో కూడా కాంగ్రెస్ ముందే ఉన్నారు అని నిరూపించుకున్నారు అందులోభాగంగా ఏదులాపురం 23 వార్డు సభ్యులు గా ప్రకటించిన తోకబతిని అనిత నామినేషన్ దాఖలు చేశారు , తన నామినేషన్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐన తోట చిన్న వెంకట రెడ్డి , వార్డు ఇంచార్జీ వంటికొమ్ములు శ్రీనివాస రెడ్డి తో పాటు వచ్చి నామినేషన్ వేశారు ,32 వార్డు సభ్యులు లకు గాను నామినేషన్లు వెయ్యటానికి 13 కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేసినారు, తొలి రోజు కావటం తో సభ్యులు తమ నామినేషన్ పత్రాలని సిద్ధం చేసరు.



## 108 అంబులెన్స్ లో కవలల జననం

**టీ మీడియా జనవరి 28, బూర్గంపాడు :** మండలం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ)లో వైద్యులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఒక గిరిజన మహిళకు విజయవంతంగా సురక్షిత ప్రసవం చేశారు. ముల్కలపల్లి మండలం, ఉటాచెరువు గ్రామానికి చెందిన మడకం జోగి (భర్త: విజయ్)కు ఇద్దరు చిన్నారులు జన్మించారు.బుధవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు జోగికు తీవ్రమైనవి, వెంటనే 108 అత్యవసర అంబులెన్స్?కు సంప్రదించారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిగా గ్రామానికి చేరుకుని, ఆమెను బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితిని గమనించిన డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది వెనువెంటనే చర్య తీసుకుని, అత్యవసర వైద్యం అందించారు. సురక్షిత ప్రసవం జరిగి, ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా జన్మించాయి. ప్రస్తుతం తల్లీబిడ్డలు అందరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.



## పంచాయతీకార్యదర్శి డబ్బులు డిమాండ్

### ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీటీసీ

**టీ మీడియా, జనవరి 28,తిరుమలాయపాలెం:** ఎర్రగడ్డ పంచాయతీ కార్యదర్శి మాధవి తీరుతో అది ఆచరణ సాధ్యం కావట్లేదని ఎర్రగడ్డ గ్రామ మాజీ ఎంపీటీసీ చీమ లక్ష్మయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశంలో ఎర్రగడ్డ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామపంచాయతీలో అంతర్గత సిసి రోడ్లు అంగన్వాడి బిల్లింగ్ మరమ్మత్తులు పనుల నిమిత్తం కోరగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తూ నిధులు మంజూరు చేశారు. ఇట్టి పనుల్లో ఆ శాఖలకు సంబంధించిన అధికారులు వెంటనే పనులు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వగా ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి మాధవి వెంటనే సంబంధిత కార్యదర్శి పై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని ఆమె స్థానంలో కొత్త పంచాయతీ కార్యదర్శులు నియమించాలని ఎంపీడీవో కు ఆయన ఫిర్యాదు చేశారు.



## టియన్ టియుసి వినతి

**టీ మీడియా ,జనవరి 28, భద్రాచలం టౌన్ :** భద్రాచలం పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ గారికి ఐటిసి పియస్ పిడి గుర్తింపు సంఘం టియన్ టియుసి, మిత్రపక్షాల నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన ట్రైబల్ ప్లస్ హౌసింగ్ లోన్ ద్వారా ఉద్యోగస్తులు అయినటువంటి గిరిజనేతరులకు ఏజెన్సీ ఏరియాలో ఇంటి నిర్మాణం కొరకు రుణాలు మంజూరు చేయుటకు నిర్ణయించారు, కావున స్థానికంగా ఉన్న ఐటిసి పియస్ పిడి భద్రాచలం పరిశ్రమంలో పని చేయుచున్న కార్మికులకు స్థానికంగా ఉంటూ ఇంటి నిర్మాణం, నవీకరణ, అదనపు అంతస్తుల నిర్మాణం కొరకు 13వ వేతన ఒప్పందంలో బ్యాంకు వారికి అవసరమైన చెక్ అఫ్ లెటర్ ను యాజమాన్యం వారు ఇచ్చే విధంగా ఒప్పించడమైనది, దీనిలో భాగంగా బ్యాంకు వారి నిర్ణయాలను అనుసరించి ఇంటి నిర్మాణానికి లోను ఇప్పించుటకు గ్రామపంచాయతీ అనుమతి పత్రం కావలసి ఉంది. కావున మన యొక్క గ్రామపంచాయతీ ద్వారా ట్రైబల్ ప్లస్ లోన్ వినియోగించు కొను కార్మికులకు ఇంటి నిర్మాణానికి అనుమతి పత్రం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. తద్వారా కార్మికుల యొక్క సొంత ఇంటి కల నెరవేర్చడానికి గ్రామ అభివృద్ధికి తోడ్పడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో కరి రాజేంద్రప్రసాద్, పోటు నరేష్, సముద్రాల అనిల్, పోటు రాంబాబు, స్వామి, అశోక్ కుమార్ రాజు, ఆవుల సతీష్, పురుషోత్తమ చార్యులు తదితరులు పాల్గొన్నారు.



## 2026 సిఎం కప్ క్రీడలు ప్రారంభం

**టీ మీడియా ,జనవరి 28, ముదిగుండ:** క్రీడల్లో విద్యార్థులు, యువత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం 2026 సిఎం కప్ క్రీడలను నిర్వోహిస్తుంది..గ్రమీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడానికే ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుంది.పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుంది. ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి యువత, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప ఆవకాశం ప్రభుత్వం కల్పించిందని.ముదిగొండ మండలం వెంకటాపురం సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సీఎంకప్ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు యువతకు తెలిపిన ఎంపీడీవో శ్రీధర్ స్వామి, తహసీల్దార్ సునీతా ఎలిజబెత్,ఎంఈఓ రమణయ్య.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కందుల బాలచందర్, సెయింట్ ఆన్స పాఠశాల ప్రిన్సిపల్ చిన్నామేరీ, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కోతుల బెడద నుంచి విముక్తి కల్పించిన సర్పంచ్

**టీ మీడియా ,జనవరి 28, కామేపల్లి:**కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీలో గ్రామంలో కోతుల బెడద తీవ్రం కావడంతో.. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ జాటోత్ లూసి ఒక వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు. గతంలో బోన్లు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోవడంతో.. యూట్యూబ్?లో చూసి ఒక ఐడియాను అమలు చేశారు. గ్రామ యువకులకు ఎలుగుబంటి వేషధారణ ధరించి వీధుల్లో తిరుగుతూ కోతులను తరిమికొట్టారు. ఎలుగుబంటిని చూసి భయపడిన కోతులు గ్రామం విడిచి పారిపోయాయి. ఈ వినూత్న ప్రయత్నానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, వార్డ్ మెంబర్స్, పంచాయతీ సిబ్బంది, పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## పాపకొల్లు గ్రామంలో పశు వైద్య శిబిరం

**టీ మీడియా, జనవరి 28, జూలూరుపాడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ బాధావత్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. మండల పశు వైద్యాధికారి డా.సాయి సందీప్ పశువులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సూపర్వైజర్ సాయి ప్రకాష్, గోపాల్ మిత్ర రజినీ, పశువైద్య సహాయకులు నరసింహ, సిబ్బంది రామనాథం, నరసింహారావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారిని సన్మానించిన వర్కర్లు



**టీ మీడియా, జనవరి 28 ,కామేపల్లి.:**కామేపల్లి మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీవీఎస్ శాస్త్రిని మండల పరిధిలోని పంచాయతీ వర్కర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వర్కర్ల సంఘం నాయకులు మేకల మల్లికార్జునరావు, శిలపాక శేషయ్య, బోడ వెంకటేష్, అనంత రాములు, తిలక్, సర్వయ్య రాంబాబు, ఇజాక్ హేమ్ల, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై వినతి పత్రం



**టీ మీడియా, జనవరి 28, భూర్గంపాడు :** సారపాక గ్రామ పంచాయతి సర్పంచ్ శివరాం నాయక్పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక సమస్యల దృష్ట్యా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన వంటి మన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుటకు ప్రతిరోజు కొన్ని వేలమంది భక్తులు వచ్చి పోతూ ఉంటారు ఇలాంటి భక్తులకు మొదటగా తారసపడేది మన సారపాక, ఇక్కడి నుండి భద్రాచలం వెళ్ళు బ్రిడ్జి మార్గంలో చాలా దుర్వాసన మరియు అపరిశుభ్రమైన ప్రదేశము ఇవే మొదట దర్శనం అవుతున్నాయి. ఇక్కడ ఈ ఏరియాలో ఉన్నటువంటి కొంతమంది వ్యాపారులు చికెన్, చేపల వ్యర్ధాలను , ఇతర పనికిరాని చెత్తను సైతం తీసుకుపోయి ఆ బ్రిడ్జి దగ్గరలో పారవేస్తున్నారు, దీని వలన చెత్త చెదారం, విపరీతమైన దుర్వాసన వస్తుంది, ఎక్కడెక్కడ నుండో వచ్చే భక్తులకు మొదటగా ఈ దుర్వాసన చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది అని, కొంతమంది భక్తుల దగ్గర నుండి మాకు సమాచారం వచ్చింది అని, కావున మా యందు దయవుంచి అట్టి వారిపై తగు చర్యలు తీసుకోగలరని, అంతే కాకుండా రోడ్ల మీద ఆవులు తిరుగుతూ ట్రాఫిక్ కి కూడా అంతరాయం కలుగుతుంది, వాహనాలు తగిలి వాటికి గాయాలు అవ్వడం జరుగుతుంది, పంచాయతీ నుండి ఒక నోటీసు ఇచ్చి సంబంధిత ఆవు యజమానులను ఆవులను ఇంట్లోనే పెట్టుకునే విధంగా కూడా చర్యలు తీసుకోగలరని వినతిపత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించి, ఖచ్చితంగా సమస్య ను పరిష్కారిస్తాను అని చెప్పారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవానీ, గౌరవ సలహాదారు ప్రమీల, మండల సభ్యులు హనుమంతు, ఇందు, లక్ష్మీ, వరలక్ష్మి, నాగదేవి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ద చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య

లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించేలా చర్యలు

పనులను పరిశీలించారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులపై జీఎం ఎం. శాలెం రాజును అడిగి వివరాలు తెలుసుకున్నారు.నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా చేపట్టాలని, ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే బొగ్గు ఉత్పత్తి, రవాణాలో రోజువారీ లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని, రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. బొగ్గు నాణ్యత, సామర్థ్యం పెంచే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీఎంతో పాటు సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) సి.హెచ్.రామకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్, ఇతర అధికారులు, సర్వే సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ
## కాంగ్రెస్ జాబితా

గాను తమ్మినేని నవీన్ 15 వ వార్డు కి గాను తమ్మినేని మంగతాయి ,16 వార్డు కి ఇనుప రాంబాబు ,17 వ వార్డు కి గొడుగోర్ల క్రిష్ణ కుమారి 19 వార్డు కి మల్లాది శిరీష ,23 కి పోకబతిని అనిత ,24 కు బానోతు భాస్కర్ ,26 కు బానోతు దివ్య, 27 వార్డు కు భూక్యా పుల్చశీదలన్ పేర్లను ప్రకటించారు.

## ఏడు నామినేషన్లు దాఖలు

మున్సిపల్ కార్పొరేషన్లోని 60 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్?లు దాఖలయ్యాయని, వీటిలో బీఆర్?ఎస్ -- 2, స్వతంత్ర అభ్యర్థి -- 1 నామినేషన్ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.మొత్తంగా జిల్లాలో ఇప్పటివరకు 7 నామినేషన్?లు దాఖలయ్యాయని, వీటిలో బీజేపీ 3, బీఆర్?ఎస్ -- 3, స్వతంత్ర అభ్యర్థులు -- 1 కాగా, ఇతర రాజకీయ పార్టీల నుంచి ఇప్పటివరకు ఎటువంటి నామినేషన్?లు దాఖలుకాలేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్?ల స్వీకరణ ప్రక్రియ జనవరి 30, 2026 సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువు లోపు అవసరమైన పత్రాలతో నామినేషన్?లు దాఖలు చేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

## విధేయతకు పట్టం.. సేవకు గుర్తింపు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. స్థానిక ప్రజల మద్దతు చూస్తుంటే మహేష్ మాతృమూర్తి ఏనుగు స్వరూప విజయం ఖాయమని స్పష్టమవుతోంది.




## భద్రాచలంలో నకిలీ

ఇలాంటి వారికి పర్మిషన్లు ఏలా ఇచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, ఇలాంటి వారిని నమ్మి వైద్యం కోసం వెళితే ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లే, నిబంధనలకు వ్యతిరేకంగా ఈ వ్యక్తి గత ఫిబ్రవరి నుండి ఈ హాస్పిటల్ నడుపుతున్నాడని సమాచారం అందుకున్న అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి హాస్పిటల్ ను సీజ్ చేసి పోలీసులకు అప్పగించడం జరిగింది. పట్టణంలో చట్ట విరుద్ధంగా ఇంకా ఎన్ని హాస్పిటల్స్ నడుపుతున్న వాటి మీద కూడా సోదాలు చేసి అటువంటి హాస్పిటల్స్ ని కూడా సీజ్ చేయడం జరుగుతుందని, నిజాలు తెలిస్తే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించిన సైదులు. అమాయక గిరిజన ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని, గత సంవత్సరం నుండి ఈ హాస్పిటల్ నడుపుతున్నా కానీ ఇప్పటివరకు కూడా గుర్తించలేని అధికారులు కూడా మన భద్రాచలంలో ఉన్నారా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు.